తెలుగు డిజిటల్ దినపత్రిక
# సిరి
...People Voice | www.siridaily.com
శనివారం, జూన్ 07, 2025 | సంపుటి-1 సంచిక-177 పేజీలు-9
The Largest Readers Local Digital Daily



2

# ప్రారంభానికి మోక్షం ఎప్పుడో?

- పాలకవర్గాలు మారినా మారని దుస్థితి
- పశువైద్యశాలలు ఉన్నా లేనట్లే..
- ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం...
- మూతపడిన పశు వైద్యశాలలు..
- పశువులకు కరువైన వైద్యం
- అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాలుగా

పశు వైద్యశాలలు

## నిరుపయోగంగా పశు వైద్యశాలలు





గ్రామీణ ప్రాంతాల్లో పశువుల ఆరోగ్యానికి.. రైతుల జీవనాధారానికి వెన్నెముఖగా నిలవాల్సిన పశు వైద్యశాలలు నేడు నిరుపయోగంగా మారాయి. గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన భవనాలు ప్రారంభోత్సవానికి నోచుకోక పశువుల పాలిట నిరీక్షణాలయాలుగా మిగిలిపోయాయి. ప్రభుత్వాలు మారినా, పశు సంపద పట్ల నిర్లక్ష్యం మాత్రం మారలేదనే ఆవేదన సర్వత్రా వ్యక్తమవుతోంది... దీంతో పశువైద్యశాలలు ప్రారంభానికి నోచుకోక దొంగలకు, అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారాయి...

పాలకులు మారినా, ప్రభుత్వాలు మారినా నిర్లక్ష్యపు నీడలో పశువైద్యశాలలు కొట్టుమిట్టాడుతున్నాయి...

(పాపన్నపేట – సిరిన్యూస్) :

# భూసమస్యల పరిష్కారమే లక్ష్యం

- భూ భారతిని సద్వినియోగం చేసుకోండి
- భూ సమస్యలుంటే దరఖాస్తు చేసుకోండి
- ఎంక్వయిరీ కి వచ్చే అధికారులకు సహకరించాలి
- ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలి
- సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



9

# గందరగోళానికి తెర !

8



- గుమ్మడిదల మున్సిపల్ వార్డుల ఏర్పాటుపై సందిగ్ధం
- అఖిలపక్షం నాయకులతో చర్చ
- నేతల్లో కదలిక తెచ్చిన సిరి కథనాలు

# సమస్యల పరిష్కారమే ధ్యేయం

- భారతి నగర్ డివిజన్ ను అభివృద్ధి చేస్తాం
- కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి
- సమస్యల పరిష్కారానికి నిధులు కేటాయించాలని కమిషనర్ కోరిన కార్పొరేటర్

8



# దేవునికి సేవ చేయడంలో మనసుకు ప్రశాంతత

- టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి

4



# కాంగ్రెస్ హయాంలోనే ఇందిరమ్మ ఇళ్లు

6



- గత ప్రభుత్వం చేసిందేమి లేదు...
- తాము అధికారంలోకి వచ్చాకే అభివృద్ధి చేసి చూపించాం
- ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీలో ఎమ్మెల్యే రోహిత్ రావు




- పాలకవర్గాలు మారినా మారని దుస్థితి
- పశువైద్యశాలలు ఉన్నా లేనట్లే..
- ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం...
- మూతపడిన పశువైద్యశాలలు..
- పశువులకు కరువైన వైద్యం
- అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాలుగా పశు వైద్యశాలలు

# ప్రారంభానికి మోక్షం ఎప్పుడో..?

### అసాంఘిక కార్యక్రమాలకు నిలయాలు..

ప్రజాధనంతో నిర్మించిన ఈ పశువైద్యశాలల భవనాలు ఇప్పుడు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాలుగా మారిపోయాయి. రాత్రివేళల్లో ఈ నిర్మానుష్య భవనాల్లో అసాంఘిక శక్తులు చేరి, ప్రజలకు భయాందోళనలు గురి చేస్తున్నారు. పశువుల ప్రాణాలను కాపాడాల్సిన ఆసుపత్రులు దొంగలు, తాగుబోతులకు ఆశ్రయాలుగా మారాయంటే అధికారుల పర్యవేక్షణ ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇప్పటికైనా పాలకులు స్పందించి నిరుపయోగంగా మారిన పశువైద్యశాల భవనాలను వినియోగంలోకి తీసుకురావాలని కోరుతున్నారు.



గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో పశు సంపదకు కీలక పాత్ర ఉంది. రైతులకు పాలు, మాంసం, వ్యవసాయ పనులకు సహాయపడే జంతువులు అనారోగ్యానికి గురైతే వారిపై తీవ్ర ప్రభావం పడుతుంది. ఈ అవసరాన్ని గుర్తించే గత ప్రభుత్వం ఎన్నో ప్రాంతాల్లో అత్యాధునిక పశు వైద్యశాలల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. నిర్మాణాలు పూర్తయ్యాయి. కనీస మౌలిక సదుపాయాలు కూడా ఏర్పాటు చేశారు. కానీ, ఎన్నికలు వచ్చి ప్రభుత్వం మారడంతో ఈ భవనాల తలుపులు తెరుచుకోలేదు.



### ప్రారంభానికి మోక్షమెప్పుడు?

ప్రధానంగా ఈ సమస్యకు కొన్ని కారణాలు కనిపిస్తున్నాయి. వైద్యశాలల నిర్వహణకు, సిబ్బంది నియామకానికి తగిన నిధులు కేటాయించకపోవడం. డాక్టర్లు, ఇతర సిబ్బందిని నియమించకపోవడం లేదా పోస్టులు ఖాళీగా ఉంచడం. గత ప్రభుత్వం చేపట్టిన ప్రాజెక్టుల పట్ల ప్రస్తుత ప్రభుత్వం ఆసక్తి చూపకపోవడం లేదా వాటిని ప్రారంభించడంలో జాప్యం చేయడం. ఉన్నత అధికారులు ఈ సమస్యపై తగిన శ్రద్ధ చూపకపోవడం వంటి సమస్యలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

### పశువుల మరణాలు..రైతులకు కష్టాలు..

ఈ పరిస్థితి వల్ల అత్యంత నష్టపోతోంది మాత్రం రైతులు, వారి పశువులు. తమ పశువులకు జబ్బు చేస్తే కొన్ని కిలోమీటర్ల దూరంలో ఉన్న ప్రైవేటు వైద్యుల వద్దకు తీసుకెళ్లాల్సి వస్తోంది. ఇది అధిక ఖర్చుతో కూడుకున్నది. సమయానికి వైద్యం అందక ఎన్నో పశువులు మృత్యువాత పడుతున్నాయి. చిన్నపాటి అనారోగ్యాలకు కూడా భారీ ఖర్చు భరించలేని రైతులు అప్పులపాలవుతున్నారు. పశువులను పోగొట్టుకోవడం వారి జీవనాధారాన్ని కోల్పోవడమే. పాపన్నపేట మండలంలోని నాగుసానిపల్లి, చికోడ్ గ్రామాలలో నిర్మించిన పశు వైద్యశాల భవనాలు గత మూడేళ్లుగా నిర్మాణాలు పూర్తి అయినప్పటికీ ప్రారంభానికి నోచుకోలేదు. దీంతో స్థానిక రైతులు తమ పశువులను పక్క గ్రామాల పశు వైద్యశాలలకు తీసుకెళ్లాల్సిన పరిస్థితి వస్తోంది. ఈ నిర్లక్ష్యం వల్ల తాము తీవ్రంగా నష్టపోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### నిరుపయోగంగా పశు వైద్యశాలలు...

నిరుపయోగంగా ఉన్న భవనాలు ప్రజాధనాన్ని వృథా చేయడమే కాకుండా, ప్రజల అవసరాలను తీర్చకుండా ఉన్నాయి. జిల్లా ఉన్నత అధికారులు ఈ సమస్యపై దృష్టి సారించి, తక్షణమే ఈ పశు వైద్యశాలలను ప్రారంభించాలి. అవసరమైన నిధులు కేటాయించి, వైద్యులు, సిబ్బందిని త్వరగా నియమించాలి. పశు సంపదను కాపాడటం అంటే రైతులకు భరోసా ఇవ్వడమే. పాలకవర్గాలు మారినా, ప్రజల సంక్షేమం ముఖ్యమని గుర్తెరిగి, ఈ భవనాలను తక్షణమే సద్వినియోగం చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# సోలార్ పంపుసెట్లు అందించాలి



- ఇందిరా సౌరగిరి
- వికాసం పథకం సమీక్షలో
- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



**సంగారెడ్డి ప్రతినిధి, జూన్ 6 (సిరి న్యూస్) :** జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇందిర సౌర గిరి వికాసం పథకం పై గిరిజన సంక్షేమ శాఖ వ్యవసాయ శాఖ, అటవీశాఖ, సంబంధిత శాఖల అధికారులతో శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ... పోడు పట్టా భూములు పొందిన రైతులకు సోలార్ పంపుసెట్లు అందించాలన్నారు. జిల్లా లో 2024-25 సంవత్సరానికిగాను 73 మంది రైతులను గుర్తించాలని ఆదేశించారు. రెండున్నర ఎకరాల భూమి నీ ఒక గ్రూప్ గా తీసుకొని ఆ గ్రూప్ లోని రైతులకు ఒక యూనిట్ 6 లక్షల రూపాయల తో మోటార్స్,సోలార్ పంప్ సెట్స్ లాంటివి పంపిణీ చేయాలన్నారు. గిరిజన రైతుల వ్యవసాయ భూమి అభివృద్ధి కోసం పాటుపడాలన్నారు. బోర్లు, సోలార్ పంపుసెట్లు అందించాలన్నారు. వారికి వ్యవసాయం ,పండ్ల తోటల పెంపకం పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. పునరుత్పత్తి శక్తి వనరులను వినియోగించి, సౌర విద్యుత్ ఆధారిత మౌలిక వసతుల కల్పనతో గిరిజన ప్రాంతాలలో జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, గిరిజన సంక్షేమ అధికారి అఖిలేష్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్, జిల్లా అటవీ శాఖ అధికారి శ్రీధర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలకం

- సీసీ కెమెరాల ఏర్పాటుకు
- స్వచ్ఛందంగా ముందుకురావాలి
- పిరమిల్ కంపెనీ సహకారంతో
- జహీరాబాద్ టౌన్ లో 93సీసీకెమెరాల ఏర్పాటు
- సీసీ కెమెరాలను ప్రారంభించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్



**సంగారెడ్డి ప్రతినిధి, జూన్ 6 (సిరి న్యూస్) :**పిరమిల్ కంపెనీ సహకారంతో.. సంగారెడ్డి జిల్లా, జహీరాబాద్ పట్టణంలో ఏర్పాటు చేసిన 93సిసి కెమెరాలను శుక్రవారం నాడు జహీరాబాద్ పట్టణ పోలీసు స్టేషన్ నందు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. జహీరాబాద్ పట్టణంలో ఏర్పాటు చేసిన ఈ సిసి కెమెరాలు ఆధునిక సాంకేతికతను కలిగి, రాత్రి సమయంలో సైతం చూడకగలిగే విధంగా నైట్ విజన్ కలిగి ఉంటాయని, ఈ కెమెరాలను పట్టణంలో పలు ప్రధాన కూడళ్లలో రైల్వే స్టేషన్, బస్ స్టేషన్స్, పట్టణం లోకి ఎంట్రీ, ఎగ్జిట్ లలో ఏర్పాటు చేయడం జరిగిందిని ఇవన్నీ కూడా జహీరాబాద్ పట్టణ పోలీసు స్టేషన్ కు అనుసందానం చేయబడి ఉంటాయని అన్నారు. ముఖ్యంగా జహీరాబాద్ జిల్లా, రాష్ట్ర సరిహద్దు కావడంలో వివిధ రకాల ఆస్థి సంభందిత నేరాలు, ఇతర రాష్ట్రాల నుండి ప్రభుత్వ నిషేధిత గంజాయి, పిడియస్ రైస్ వంటి ఇతరములు అక్రమ రవాణా జరగడానికి అవకాశం ఉందని, సిసి కెమెరాల ఆధారంగా వీటిని అధిగమించడంతో పాటు, జరిగిన నేరాలను పరిశోధించడంలో ఈ సిసి కెమెరాల ప్రాధాన్యత చాలా కీలకం అని అన్నారు. జిల్లా ప్రజలు సిసి కెమెరాల ప్రాధాన్యతను గుర్తించి, అవగాహన కలిగి స్వచ్ఛంధంగా మీ, మీ గ్రామాలలో, పట్టణాలలో సిసి కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలని ఎస్పీ సూచించారు. ఈ సిసి కెమెరాల ఏర్పాటుకు కృషి చేసిన జహీరాబాద్ డియస్పీ, సైదా నాయక్, ఇన్స్పెక్టర్ శివలింగం, టౌన్ ఎస్ఐ కాశీనాథ్ లను మరియు సిసి కెమెరాల ఏర్పాటు కు ముందుకు వచ్చిన పిరమిల్ సంస్థ యాజమాన్యాన్ని ఎస్పీ అభినందించారు.



# పేదలకు సన్న బియ్యం వరం

- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



**సంగారెడ్డి ప్రతినిధి, జూన్ 6 (సిరి న్యూస్) :**పేదలకు సన్న బియ్యం వరం అని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. సంగారెడ్డి పట్టణం లోని శాంతి నగర్ షాపు నం 28 ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తుకాన్ని, బియాన్ని, రికార్డులను, స్టాకును,కొత్తగా రేషన్ కార్డు వచ్చిన వారి లిస్టు ను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సన్నబియ్యం పేదలకు వరం అన్నారు. జూన్ 30 వరకు బియ్యం పంపిణీ చేస్తామన్నారు. వినియోగదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. వేలి ముద్ర లో సాంకేతిక సమస్యలు వస్తె సాంకేతిక నిపుణులు బృందం పరిష్కరిస్తుందన్నారు. 3 నెలల కోసం రేషన్ ఇస్తునందున ప్రజలకు అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ తనికి లో అదనపు కలెక్టర్ మాధురి,సివిల్ సప్లై మేనేజర్ అంబదాస్ రాజేశ్వర్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# మొక్కలను నాటుదాం.. పర్యావరణాన్ని కాపాడుదాం

**గుమ్మడిదల, జూన్ 6 (సిరి న్యూస్) :** ప్రపంచ పర్యవేక్షణ దినాన్ని పురస్కరించుకొని కానుకుంట గ్రామంలో మొక్కలు నాటారు. గుమ్మడిదల మండల పరిధిలోని కానుకుంట గ్రామంలో పర్యావరణ దినోత్సవ సందర్భంగా మన జీవితాన్ని ప్రభావితం చేసే వాతావరణమే పర్యావరణం కాబట్టి ప్రతి ఒక్కరు తన వంతు బాధ్యతగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. కాలుష్య నియంత్రణ చేయకపోవడంతో అనేక రకాల వ్యాధులు వస్తున్నాయని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటలని తమ వంతు సామాజిక బాధ్యతగా తీసుకోవాలని నాటిన మొక్కలను పెరిగే వరకు సంరక్షించుకోవాలని కోరారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి విజయశాంతి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ ప్రత్యూష, తెలంగాణ ఉద్యమకారుడు కుమ్మరి వెంకటేష్, కానుకుంట గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంజాత్ ఖాన్, బాల్ రెడ్డి, లక్ష్మీనరసింహారెడ్డి, పెంటారెడ్డి, జుర్రు వెంకటేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.



# కార్మికుడి కుమార్తె వివాహానికి ఆర్థిక సహాయం

**పటాన్ చెరువు, జూన్ 6 (సిరి న్యూస్) :** బొల్లారం మున్సిపల్ శాఖ లో ఉద్యోగిగా పని చేస్తూ అకాల మరణం చెందిన దేవయ్య ఇంట్లో వివాహానికి బొల్లారం బిజెపి పట్టణ శాఖ అధ్యక్షుడు కెజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి ఆర్థిక సహాయం అందించారు. మున్సిపల్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న దేవయ్య ఇటీవల అకస్మాత్తుగా మృతి చెందాడు. అతనికి భార్య, ఒక కొడుకు, ఇద్దరు కుమార్తెలు. అతని భార్యకు దీర్ఘ కాలిక వ్యాధి వలన కంటి చూపు లోపం కారణంగా ఇంటికే పరిమితం అయ్యారు. కాగా ఇటీవల ఒక కుమార్తె కు వివాహం నిశ్చయం అయ్యింది. దీంతో ఆ కుటుంబ పరిస్థితి తెలుసుకున్న కెజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి వివాహానికి తన వంతుగా రూ 15 వేలు సహాయం అందించారు. ఇంటి యజమానిని కోల్పోయిన తమ కుటుంబానికి అండగా నిలిచి, వివాహానికి ఆర్థిక సహాయం అందించిన ఆనంద్ కృష్ణారెడ్డి కి ఆ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# దేవునికి సేవ చేయడంలో మనసుకు ప్రశాంతత



- టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి

**సదాశివపేట. జూన్ 6 (సిరి న్యూస్):** సదాశివపేటలోని లోపలి కోట హనుమాన్ మందిరం నూతన అధ్యక్షుడు నాగారం శ్రీనివాస్ మరియు కమిటీ ప్రమాణ స్వీకారోత్సవంలో భాగంగా టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి ముఖ్యఅతిథిగా రావడం జరిగింది. ఈ సందర్భంగా నిర్మల జయప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ దేవునికి సేవ చేయడంలో మనసుకే ప్రశాంతత కలిగిస్తుందన్నారు. దైవ సేవ చేయాలంటే కూడా అదృష్టం ఉండాలన్నారు. ఆలయాభివృద్ధికై తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. ఆలయ కమిటీ నూతన అధ్యక్షుడు నాగారం శ్రీనివాస్ మాట్లాడుతూ దేవునికి సేవ చేసే అవకాశం దొరకడం అదృష్టంగా భావిస్తున్నా అని అన్నారు. ఆలయ అభివృద్ధి కోసమై టీజీఐఐసీ నిర్మల జగ్గారెడ్డి సహకారం ఎల్లప్పుడూ ఉండాలని ఆమెను కోరారు. అంతకుముందు నిర్మల రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఎండోమెంట్ ఆఫీసర్ రంగారావు, శివ రుద్రప్ప ఆధ్వర్యంలో అధ్యక్షుడు మరియు కమిటీ మెంబర్స్ పోల నిర్మల మనోహర్, గాజుల అశోక్, జయరాం మనోహర్, బాలరాజు, పోల సంగమేశ్వర్ లకు ప్రమాణస్వీకారం చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సి డి సి చైర్మన్ రామ్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంది కృష్ణ, కాంగ్రెస్ పట్టణ మండల అధ్యక్షులు మునిపల్లి సత్యనారాయణ, సిద్ధన్న, మాజీ కౌన్సిలర్లు పిల్లోడి విశ్వనాథం, నాగరాజు గౌడ్, గుండు రవి, అరుణ్ కుమార్, పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు మునిపల్లి విశ్వనాథం, లోపలి కోట పద్మశాలి సంఘం అధ్యక్షులు మునిపల్లి రామకృష్ణ , కాంగ్రెస్ నాయకులు చిరు,కోడూరు శరత్, వీరన్న, శంకర్ గౌడ్, విష్ణు వర్ధన్ రెడ్డి, బిట్ల ప్రేమ్ కుమార్, సత్యనారాయణ,లడ్డు, తుకారం, లోపలి కోట వాసులు తదితరులు పాల్గొన్నారు.




# ఆలయ నిర్మాణానికి విరాళం

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి





**పటాన్ చెరువు, జూన్ 6 (సిరి న్యూస్) :** పటాన్ చెరువు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అను నిత్యం తన దైవ భక్తిని చాటుకుంటున్నారు. నియోజకవర్గంలో ఎక్కడ నూతన దేవాలయం నిర్మాణం జరిగిన విరాళాలు అందిస్తూ ఆలయాల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్నారు. తాజాగా పటాన్ చెరువు నియోజకవర్గం రామచంద్రపురం డివిజన్ పరిధి లోని కాకతీయ నగర్ కాలనీలో గల సీతారామ దాసంజేనేయ స్వామి దేవాలయంలో శ్రీ భవానీ కోటి పార్థవ పంచ ముఖ లింగేశ్వర స్వామి ప్రతిష్ఠాపన కార్యక్రమానికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై... ఆలయ అభివృద్ధికి ఐదు లక్షల రూపాయల విరాళం అందించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతిష్ఠాపన కార్యక్రమానికి హాజరైన తోగుట పీఠాధిపతి శ్రీ మాధవానంద సరస్వతి స్వామి వారిని కలిసి.. ఆశీర్వాచనాలు తీసుకున్నారు. రాబోయే రోజుల్లోనూ ఆలయ అభివృద్ధికి మరింత తోడ్పాటు అందిస్తానని హామీ ఇచ్చారు.

# ప్రభుత్వ స్కూళ్లలో ప్రవేశాలు పెంచడమే బడిబాట లక్ష్యం

- ప్రధానోపాధ్యాయులు సుబ్బలక్ష్మి



**గుమ్మడిదల, జూన్ 6 (సిరి న్యూస్) :** ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల ప్రవేశాలను పెంచేందుకు శుక్రవారం నుండి బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించారు. మండల కేంద్రమైన గుమ్మడిదల తో పాటు బొంతపల్లి, అన్నారం, దోమడుగు, నల్లవల్లి, కానుకుంట, మంబాపూర్ గ్రామాలలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి జూన్ 6 నుంచి 17వ తేదీ వరకు చేపట్టే కార్యక్రమాలను విద్యార్థులను బడిలో చేర్పించేలా కార్యాచరణను సిద్ధం చేసుకున్నారు. ఈ మేరకు టీచర్లు బడి బయట ఉన్న పిల్లలతో పాటు బాల కార్మికులు, అనాధలు, అంగన్వాడి చిన్నారులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడం వంటి కార్యక్రమాలను చేపడుతున్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఉచిత బుక్స్ తో పాటు నోటు పుస్తకాలను పంపిణీ చేస్తున్నామని ప్రచారం నిర్వహించారు. కొత్త ప్రణాళికతో ప్రభుత్వ బడులలో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ప్రయత్నిస్తున్నారు. అందులో భాగంగా గ్రామంలోని మహిళా సమాఖ్య సంఘాల సహకారంతో గ్రామంలో ర్యాలీలను నిర్వహించారు. గ్రామసభలను ఏర్పాటు చేశారు. బడిబాట ఆవశ్యకతతో పాటు ప్రభుత్వ పాఠశాల ప్రాధాన్యతను తల్లిదండ్రులకు వివరించారు. గుమ్మడిదలలో జరిగిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సుబ్బలక్ష్మి ఉపాధ్యాయులు రామచంద్రారెడ్డి ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య బోధన

- ప్రధానోపాధ్యాయులు శ్రీకిషన్



**చేగుంట, జూన్ 6 (సిరి న్యూస్) :** ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య బోధన జరుగుతుందని, పేదలకు ఉచితంగా దుస్తులు, పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న భోజనం తదితర వసతులను ప్రభుత్వం కల్పిస్తోందని ప్రధానోపాధ్యాయులు శ్రీకిషన్ అన్నారు. ఆచార్య జయ శంకర్ బడిబాట ర్యాలిని నేడు అయన ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రైవేటు,పాఠశాలలకు,దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ విద్యాబోధన, అటల్ టింకరింగ్, ల్యాబ్ వంటి అత్యాధునికమైన సౌకర్యాలను కల్పిస్తున్నామన్నారు. గ్రామాల్లో ఉన్న పేద ప్రజల పిల్లలకి, నాణ్యమైన, విద్యా బోధన,చేయడంతో పాటు అన్ని విధాలుగా అందుకుంటూ వారిని ఉత్తములుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు.ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి కృష్ణ, ఉపాధ్యాయుల బృందం, ఆశవర్కర్, అంగన్వాడీ టీచర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# తుర్కపల్లిలో ఆచార్య జయశంకర్ బడిబాట




**నారాయణఖేడ్, జూన్ 6 (సిరి న్యూస్) :** నారాయణఖేడ్ మండల్ తుర్కపల్లి, గ్రామంలో ఆచార్య జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా పాఠశాల నుండి ర్యాలీగా వచ్చి గ్రామ పంచాయతీలో గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామ సెక్రటరీ, విజయలక్ష్మి, అంగన్వాడీ టీచర్ పార్వతీ, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు గ్రామస్తులు పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాల కోసం శుక్రవారం నుంచి నారాయణఖే నియోజకవర్గం అన్ని మండలాల పరిధిలోని పాఠశాలల్లో ఆచార్య జయశంకర్ బడిబాట ప్రారంభం అయింది. షెడ్యూల్ ప్రకారం తొలిరోజు బడి ఉన్న ప్రతి గ్రామంలో స్థానిక ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రుల భాగస్వామ్యంతో తుర్కపల్లి గ్రామపంచాయతీలో గ్రామసభ నిర్వహించారు. 7న ఉపాధ్యాయులు ప్రతి ఇంటిని సందర్శించి, బడి ఈడు పిల్లలను గుర్తించాల్సి ఉంటుంది. 12న పాఠశాలలు పునఃప్రారంభం అవుతున్నందున 10వ తేదీ నాటికి బడులను శుభ్రం చేసి సిద్ధం చేస్తారు. ఆరోజు పాఠశాలలను అలంకరించి, ముగ్గులు వేసి... పండగ వాతావరణంలో విద్యార్థులకు, తల్లిదండ్రులకు, గ్రామస్థులకు స్వాగతం పలుకుతారు. పేరెంట్ టీచర్ మీటింగ్(పీటీఎం) సైతం నిర్వహించాల్సి ఉంటుంది. 'బడి ఈడు పిల్లలందర్నీ ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించడానికి తలపెట్టిన బడిబాటలో ఉపాధ్యాయులంతా పాల్గొనాలి. పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేలా కలిసికట్టుగా కృషి చేద్దాం' అని టీఆర్టీఎఫ్ కోరింది. రాష్ట్రవ్యాప్తంగా 26,106 ప్రభుత్వ, పంచాయతీరాజ్ పాఠశాలల్లో గత విద్యా సంవత్సరం లెక్కల ప్రకారం 16.86 లక్షల మంది విద్యార్థులున్నారు.

# బడి బాటతోనే పల్లెల్లో చైతన్యం

- సంగారెడ్డి జిల్లా విద్యా శాఖాధికారి వెంకటేశ్వర్లు



**పటాన్ చెరు, జూన్ 6 (సిరి న్యూస్) :** ప్రభుత్వం ప్రతి ఏటా చేపడుతున్న బడి బాట వల్ల ప్రజల్లో చైతన్యం కలుగుతుందని, సంగారెడ్డి జిల్లా విద్యా శాఖాధికారి వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం నుండి ప్రారంభమైన బడిబాట కార్యక్రమంలో భాగంగా ఆయన పటాన్ చెరువు మండల పరిధిలోని ఇంద్రేశం పాఠశాలలో నిర్వహించిన గ్రామ సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బడి బాట తో గ్రామ ప్రజల లో చైతన్యం వస్తోందన్నారు. అందరూ ఈ అవకాశం వినియోగించూ కావాలని అన్నారు. స్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రావు పాఠశాలలో గత ఆరు సంవత్సరాలు గా జరుగుతున్న అభివృద్ధి చేపడుతున్న కార్యక్రమాల ను వివరించారు. విద్యార్థుల తల్లిదండ్రుల చిరకాల కోరిక ఐన స్కూల్ అప్ గ్రేడేషన్ చేయవలసిందిగా కోరడంతో, జిల్లా విద్యాధికారి తన ప్రసంగం లో ప్రతిపాదనలు పంపితే వెంటనే హైస్కూల్ గా అప్ గ్రేడ్ చేస్తామని చెప్పారు. ఎక్కువ సంఖ్యలో విద్యార్థుల నమోదు ఉన్నందున వర్క్ అడ్జస్ట్‌మెంట్ కింద ఉపాధ్యాయులను కూడా పంపిస్తానని గ్రామస్తుల హర్షద్వానాల మధ్య ప్రకటించారు. విద్య వల్లనే సమాజంలో విలువ వస్తుందని బడి ఈడు పిల్లలను తప్పక బడిలో చేర్పించాలని తల్లిదండ్రులకు డి ఇ ఓ సూచించారు.

పాఠశాల అభివృద్ధి కొరకు కృషి చేస్తున్న ఉపాధ్యాయులను అందుకు తమకు పూర్తి సహాయ సహకారాలందిస్తున్న గ్రామ పెద్దలను అభినందించారు. ఈ సందర్భంగా దాతలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బడిబాట కర పత్రం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీ ఎం ఓ వేంకటేశం, మండల. విద్యాధికారి నాగేశ్వర్ నాయక్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ బండి శాంతి, మాజీ చైర్మన్ పురుషోత్తం, మాజీ సర్పంచ్ బండి శంకర్, మాజీ ఉప సర్పంచ్ శివకుమార్, మాజీ వార్డు సభ్యులు, దాతలు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆగిన పాఠశాల భవన నిర్మాణం ప్రారంభించాలి




**నార్సింగి, జూన్ 6 (సిరి న్యూస్) :** మండల కేంద్రంలో బిజెపి మండల, పట్టణ శాఖ అధ్యక్షులు చంద్రశేఖర్, మైలారం నర్సింలు ఆధ్వర్యంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ను పార్టీ నాయకులు శుక్రవారం సందర్శించారు. నాయకులు మాట్లాడుతూ మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా పాఠశాల నూతన భవన నిర్మాణ పనులు చేపడతామని మూడు సంవత్సరాల క్రితం భవనాన్ని అధికారులు కూల్చి వేశారన్నారు. విద్యార్థుల తల్లి తండ్రులు నిర్మాణం గురించి ప్రశ్నిస్తే నూతన భవనానికి నిర్మాణానికి ఏర్పాట్లు చేస్తామని అబద్ధాలు చెబుతున్నారే తప్ప నిర్మాణం మొదలు చేయడం లేదని మండి పడ్డారు. ఏళ్లు గడుస్తున్నా భవన నిర్మాణం ముందుకు సాగడం లేదని, ఇక్కడ చదివే విద్యార్థులను తాత్కాలికంగా పక్కనే ఉన్న ఉర్దూ మీడియం పాఠశాల భవనంలో తరలించి నిర్మాణం మరిచారని అన్నారు. సంభందిత అధికారులు స్పందించి వెంటనే నూతన భవనం నిర్మాణం చేయాలని బిజెపి మండల శాఖ పట్టణ శాఖ నాయకులు డిమాండ్ చేశారు.

# తూతూ మంత్రంగా తొలిరోజు బడిబాట

- చర్యలకు బీజేపీ నాయకుల డిమాండ్

**నార్సింగి, జూన్ 6 (సిరి న్యూస్) :** మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో శుక్రవారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని గ్రామ సభలతో ప్రారంభించామని మండల విద్యాధికారి గంగా బాయ్ తెలిపారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచడమే లక్ష్యంగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాల లోని విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన చేస్తామని అన్నారు. బడి ఈడు పిల్లలు అందరినీ ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని, మంచి భవిష్యత్తు కొరకు అందరూ సహకారం అందించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఉచిత యూనిఫామ్, పాఠ్య, నోట్ పుస్తకాలు, పౌష్టిక మధ్యాహ్న భోజన సౌకర్యాలు కల్పిస్తున్నామని గ్రామ ప్రజలకు వివరించారు. ఇదిలా ఉండగా మండల కేంద్రంలో నార్సింగి గ్రామ పంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన బడిబాట కార్యక్రమం ఉదయం 9:30 ని ప్రారంభిస్తామని మండల విద్యాధికారి ప్రకటన చేసి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు 8:30 కే కార్యక్రమాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు రాకుండానే ప్రారంభించి, 9 గం లకే పూర్తి చేశారని బీజేపీ మండల శాఖ నాయకులు మీడియా తో మాట్లాడుతూ ఆరోపించారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న కార్యక్రమం పై తొలి రోజే నిర్లక్ష్యం చేయడం ఏంటని, విద్యార్థుల చదువుల కోసం ఏర్పాటు చేసిన కార్యక్రమం ఇలా తూ తూ మంత్రంగా నిర్వహించడం లో వారి చిత్తశుద్ధిని నాయకులు, తల్లి దండ్రులు ప్రశ్నిస్తున్నారు. ఈ విషయమై పై అధికారులు స్పందించి బడిబాట కార్యక్రమాన్ని నిర్లక్ష్యంగా నిర్వహించిన అధికారుల పై చర్యలు తీసుకోవాలని బిజెపి మండల, పట్టణ శాఖ నాయకులు, తల్లిదండ్రులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చంద్ర శేఖర్, పట్టణ అధ్యక్షుడు నరింహులు, జిల్లా కిసాన్ సంఘ్ ఉపాధ్యక్షుడు లింగా రెడ్డి, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, నాయకులు సత్య పాల్ రెడ్డి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# నర్సాపూర్ డిపోను పరిశీలించిన రీజినల్ మేనేజర్



**నర్సాపూర్ మే 6 ,(సిరి న్యూస్):** నర్సాపూర్ బస్ డిపో ఏర్పాటు మూడు సంవత్సరాలు గడుస్తున్న అనేక సమస్యల వెంటాడుతున్నాయి. నూతనంగా వచ్చిన రీజినల్ మేనేజర్ విజయ్ భాస్కర్ గురువారం నర్సాపూర్ బస్ డిపోను తనిఖీ చేశారు. డిపో గ్యారేజ్, బస్టాండ్ సందర్శించి డిపోకు సంబంధించిన సమస్యలను ఇతర విషయాలను సిబ్బందికి అడిగి తెలుసుకొని సిబ్బందికి తగు సూచనలు ఇచ్చారు, డిపో ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మెదక్ డిపో మేనేజర్ సురేఖ నర్సాపూర్ డిపో ఇన్చార్జ్ లక్ష్మణ్ మరియు ఇబ్బంది ఉన్నారు.

# కాంగ్రెస్ హయాంలోనే ఇందిరమ్మ ఇళ్లు



- గత ప్రభుత్వం చేసిందేమి లేదు...
- కేవలం హామీలకే పరిమితం
- తాము అధికారంలోకి వచ్చాకే
- నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపించాం
- ఇందిర్మమ్మ ఇండ్ల పట్టాల పంపిణీలో ఎమ్మెల్యే రోహిత్ రావు

**మెదక్ ప్రతినిధి, జూన్ 06, (సిరి న్యూస్)** : రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం వచ్చిన తర్వాతే నియోజకవర్గంలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరైనవని స్థానిక శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. శుక్రవారం హవేలి ఘనపూర్ తో 450 తో పాటు రామాయంపేట మండలంలోని 366 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత పాలకులు పదేళ్ల కాలంలో కనీసం ఒక ఇల్లు కూడా ఇవ్వలేదని, ఈరోజు మెదక్ నియోజకవర్గ వ్యాప్తంగా ఏ గ్రామం పోయి చూసిన గతంలో ఇందిరమ్మ రాజ్యంలో ఇచ్చిన ఇందిరమ్మ ఇల్లు దర్శనమిస్తాయని అన్నారు. ఎన్నికల ముందు ఎన్నికల తర్వాత ఒకలాగా చేసే పద్ధతి తమ ప్రభుత్వానికి కాదని, మీ ఇంట్లో ఒక కుటుంబ సభ్యుని లాగా ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నామన్నారు. చెప్పిన విధంగానే అభివృద్ధి సంక్షేమ సేవా కార్యక్రమాలు చేపట్టి మెదక్ నియోజకవర్గాన్ని బ్రహ్మాండంగా అభివృద్ధి చేస్తున్నామన్నారు.

## గత ప్రభుత్వ పాలనలో..

ప్రభుత్వ బాలికల పాఠశాలల్లో మరుగుదొడ్లు లేని పరిస్థితి ఉండేదని ప్రస్తుతం అన్ని పాఠశాలల్లో కూడా నేడు బాత్రూంలు నిర్మించి ఉపయోగాలకు తీసుకురావడం జరిగిందన్నారు. ఏడుపాయల వానదుర్గ ఆలయానికి గత ప్రభుత్వం 100 కోట్లు, 200 కోట్లు ఇస్తామని మాటలతో సరిపెట్టుకున్నదని కానీ తాము గెలిచిన 14 నెలల కాలంలోనే ఏడుపాయలను బ్రహ్మాండంగా అభివృద్ధి చేసి భక్తులకు సకల సౌకర్యాలు కల్పించి దర్శన భాగ్యం కల్పించామన్నారు. విద్యా, వైద్యం ప్రదాన అజెండాగా చేసుకునే పిల్లలకు నాణ్యమైన గుణాత్మక విద్య అందించాలనే ఉద్దేశ్యంతో రామాయంపేట మండల కేంద్రంలో 25 ఎకరాలలో 200 కోట్ల రూపాయలు వ్యయంతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మించుకో బోతున్నామ్మన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ మాణిక్యం, రామాయంపేట మున్సిపల్ కమిషనర్ దేవేందర్,ఎంపీడీవో సజలుద్దీన్, డీఈ యాదగిరితో పాటు పలువురు ప్రజాప్రతినిధులు ఇందిరమ్మ గృహ నిర్మాణ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య

- ఆర్టిఫిషియల్ ఇంటిలీజెన్స్ ద్వారా
- అర్ధమయ్యే విధంగా బోధన
- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**చేగుంట జూన్ 06(సిరి న్యూస్):** బడిబాటలో భాగంగా చేగుంట మండల కేంద్రంలోని సుభాష్ నగర్ లో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, మెదక్ జిల్లా విద్యాధికారి డాక్టర్ రాధాకిషన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య , ప్రభుత్వ పాఠశాలలలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా పిల్లలకు అర్థమయ్యే విధంగా ఉపాధ్యాయులు విద్యను అందిస్తున్నారని, ప్రభుత్వం ఉచితంగా పాఠ్య పుస్తకాలు నోట్ బుక్స్ అందిస్తున్నారని, ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు ఇప్పుడు అన్ని రంగాలలో ఉన్నారు అని, పదవ తరగతి పూర్తయిన విద్యార్థులు పై తరగతులలో చేరాలని వారు అన్నారు, మెదక్ జిల్లా విద్యాధికారి డాక్టర్ రాధాకిషన్ మాట్లాడుతూ నేను ఒకటవ తరగతి నుంచి పి హెచ్ డి వరకు ప్రభుత్వ పాఠశాలలో చదివానని, ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక వసతులు ప్రభుత్వం కల్పిస్తుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నీరజ, ఎంపీడీఓ చెన్నారెడ్డి, ఏపీఎం లక్ష్మీ నరసమ్మ, ఉపాధ్యాయులు చల్లా లక్ష్మణ్,శ్రీనివాస్, యాదగిరి, కవిత,వెంకటేష్, రేఖ, రాధా, శారదా, రఘుపతి, సుధాకర్ రెడ్డి, సురేందర్,రాజేశ్వర్, మనోహర్, రమాదేవి, భవాని,సరస్వతి,శ్రీవాణి, సిద్దిరాములు, ఉమా,అంగన్ వాడి ఉపాధ్యాయులు స్వర్ణలత,రేణుక, రాణి, సుగుణ, పద్మ, వాణి, సి ఆర్ పి రమేష్ తదితరులు పాల్గొన్నారు.




## అందుగులపల్లిలో

# రెవెన్యూ సదస్సు



**వెల్దుర్తి, జూన్ 6 (సిరి న్యూస్) :** వెల్దుర్తి మండలంలోని అందుగులపల్లి గ్రామంలో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులను జిల్లా అదనపు కలెక్టర్ నాగేష్ సందర్శించి సదస్సు నడుస్తున్న తీరును, వచ్చిన ధరఖాస్తులను పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ అవకాశాన్ని జిల్లాలోని అన్ని మండలాల రైతులు, ప్రజలు వినియోగించుకుని లబ్ది పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ తో పాటు వెల్దుర్తి తహసీల్దార్ బాల లక్ష్మి, ఆర్ఐ నర్సింగ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సును సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**చేగుంట జూన్ 06 (సిరి న్యూస్) :** రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు చేగుంట మండల్ అనంతసాగర్ గ్రామంలో నిర్వహిస్తున్న భూ భారతి రెవెన్యూ సదస్సు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా రైతుల దరఖాస్తులను పరిశీలించినారు. ఎక్కువ దరఖాస్తులు ప్రభుత్వ భూముల కొనుగోలు సంబంధించి ఉండడంతో అర్జిదారులతో ముచ్చటించారు. నిబంధనల ప్రకారం ప్రభుత్వ భూముల కొనుగోలు - అమ్మకాలు జరుగరాదని, ఇట్టి దరఖాస్తుల వివరాలు ప్రభుత్వానికి నివేదిస్తామని చెప్పారు. ప్రభుత్వ తదుపరి ఉత్తర్వుల మేరకు తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందనీ తెలిపారు. రైతులు తమ భూసమస్యల పరిష్కారం కోసం అర్జీలను సమర్పించినట్లయితే, ఇట్టి అర్జీలను పరిశీలించి, నిబంధనల మేరకు భూ సమస్యల పరిష్కారం కోసం తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీం ,2 లీడర్ డిప్యూటీ తాసిల్దార్ స్వప్న, రెవెన్యూ ఇన్స్పెక్టర్ లు జయభారత్ రెడ్డి , సర్వేయర్, రవీందర్, పంచాయతీ కార్యదర్శి ,తహసీల్దార్ కార్యాలయం సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు .

# స్వాగత తోరణం ప్రారంభం



**పటాన్ చెరువు, జూన్ 6, (సిరి న్యూస్):** పటాన్ చెరువు నియోజకవర్గం అమీన్ పూర్ మున్సిపల్ పరిధి లోని పటేల్ గూడ గ్రామంలో నూతనంగా నిర్మించిన దుర్గామాత ఆలయ స్వాగత తోరణాన్ని పటాన్ చెరువు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి శుక్రవారం ఉదయం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, సీనియర్ నాయకులు కార్యకర్తలు పాలొన్నారు. సొంత నిధులతో ఆలయ తోరణాన్ని నిర్మించడం పట్ల మాజీ ఎంపీపీ దేవానంద్ ను గూడెం మహిపాల్ రెడ్డి అభినందించారు.

# ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య



- ప్రధానోపాధ్యాయుడు హనుమంతు

**చిన్నశంకరంపేట జూన్ 6 (సిరి న్యూస్)** : ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం నిర్వహణలో భాగంగా మల్లుపల్లి, చందాపూర్ చిన్న శంకరంపేట మిర్జాపల్లి, , గవ్వలపల్లి మదూర్, చెన్నెపల్లి,శాలిపేటతో పాటు పలు పాఠశాలలో గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి అధ్యక్షతన గ్రామంలోని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు మరియు గ్రామస్తులు తల్లిదండ్రులు అంగన్వాడీ టీచర్లు అలాగే యువకులు, మహిళా సంఘాల సభ్యులు సమక్షంలో బడిబాట కార్యక్రమాలు నిర్వహించారు. మల్లుపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు హనుమంతు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోనే అనుభవం కలిగిన ఉపాధ్యాయులచే నాణ్యమైన స్వేచ్ఛతో కూడిన విద్య బోధన అనేది విద్యార్థి కేంద్రీకృతంగా ఉంటుందని అలాగే ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు,నోట్ పుస్తకాలు, రెండూజాతల యూనిఫామ్ లు, ఉచిత మధ్యాహ్న భోజనం, శారీరక విద్య లాంటివి కేవలం ప్రభుత్వ పాఠశాలలోనే ఉంటాయని ప్రతి ఒక విద్యార్థిని ప్రభుత్వ బడులలో చేర్పించాలని కోరారు.బడిబాట కార్యక్రమము జూన్ 6వ తేదీ నుండి 19వ తేదీ వరకు కొనసాగుతుందని, అలాగే రోజు వారి బడిబాటలో చేసే కార్యక్రమాల గురించి కూడా తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు హనుమంతు, ఉపాధ్యాయురాలు మాధవి, పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్ ఆశ వర్కర్ జ్యోతి మహిళా సంఘాలు, యువకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయిలో మిర్జాపల్లి పాఠశాల ఇరువురు విద్యార్థులు ఎంపిక

- మండల విద్యాధికారి పుష్ప వేణి



**చిన్న శంకరంపేట జూన్ 6(సిరి న్యూస్):** మండలంలోని మిర్జాపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కి చెందిన 9వ తరగతి విద్యార్థులు ప్రశాంత్, వినయ్ కుమార్, నివాస్ రాయుడు, జాతీయస్థాయిలో నిర్వహించిన 2024-2025లో భాగంగా స్కూల్ ఇన్నోవేషన్ మారథాన్ ఎంపికైనట్లు మండల విద్యాధికారి పుష్పవేణి శుక్రవారం తెలిపారు. స్కూల్ ఇన్వోవేషన్ మారథాన్ జాతీయస్థాయిలో ప్రభుత్వ ప్రైవేట్ విద్యాసంస్థల్లో జాతీయస్థాయిలో నిర్వహించిన పోటీలలో టాప్-1000 టీమ్స్ లో బ్లింకింగ్ స్టార్ అనే టీం మెదక్ జిల్లా నుండి మిర్జాపల్లి పాఠశాల ఎంపికైంది. గైడ్ టీచర్ ఆర్. రాజేష్, (గణితం) స్కూల్ అసిస్టెంట్, ప్రధానోపాధ్యాయులు పుష్ప వేణి ఉపాధ్యాయుల సహకారంతో విన్నూత్నంగా తయారు చేసినవ్యవసాయంలో కోళ్ల ఫారం లో వాడే విత్తన శుద్ధి యంత్రం"జాతీయస్థాయిలో ప్రభుత్వ పాఠశాల మిర్జాపల్లి విద్యార్థులు ఎంపిక కావడంతో విద్యా కమిటీ చైర్మన్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి,పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

# ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య

- ప్రధానోపాధ్యాయులు బీ.సాంబయ్య
- గ్రామ పంచాయతీ సెక్రటరీ బలరాం రెడ్డి



**వెల్దుర్తి జూన్ 6 (సిరి న్యూస్)** :బడిబాటలో భాగంగా వెల్దుర్తి గ్రామపంచాయతీలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బీ.సాంబయ్య , గ్రామ పంచాయతీ సెక్రటరీ బలరాం రెడ్డి ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఈ బడిబాట ముఖ్య ఉద్దేశం గ్రామంలో గల ప్రతి ఇంటిని సర్వే చేస్తూ బడి వయసుగల విద్యార్థులను గుర్తించి బడిలో చేర్చుకోవడం. ప్రైవేట్ పాఠశాల కు వెళ్లుచున్న విద్యార్థులను గుర్తించి ప్రభుత్వ పాఠశాలో చేర్పించడం, ఈ రోజు జరిగిన గ్రామ సభ యందు వెల్దుర్తి జిల్లా పరిషత్ హై స్కూల్ పాఠశాలలో గల వసతుల గురించి ఉన్న విద్యార్థుల గురించి తెలియజేసి అలాగే పాఠశాలలో చేర్పించాలని తెలియజేయడం జరిగింది. మరియు 10వ తరగతిలో మండల టాపర్ గా నిలిచిన భావన ను గ్రామస్తులు సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వెంకటస్వామి, శ్రీనివాస్ రావు,నర్సింహారెడ్డి, అర్చన, నవనీత, అమూల్య,పద్మజ, చార్లెస్,వెంకట్ రెడ్డి, రేణుక దేవి, రాధికప్రియదర్శిని, వాణిశ్రీ, రాము మరియు ప్రాథమిక పాఠశాల యెల్దుర్తి ప్రధానోపాధ్యాయురాలు యం. సృజన మరియు ఉపాధ్యాయురాలు రినారాయ్, దివ్య,గ్రామస్తులు పాల్గొన్నారు.

# స్వశక్తితోనే యువత ఆర్థిక వృద్ధిలోకి

- ఎమ్మెల్యే చింత ప్రభాకర్



**సదాశివపేట. జూన్ 6. (సిరి న్యూస్)** : సదాశివపేటలో శుక్రవారం బిజ్జాల సాయిరాం నూతనంగా ఏర్పాటుచేసిన సంగమేశ్వర టిఫిన్ సెంటర్ ఎమ్మెల్యే చింత ప్రభాకర్ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ యువత స్వశక్తితోనే ఆర్థిక వృద్ధిలోకి రావడం జరుగుతుందని, యువత వ్యాపారంలోకి వచ్చి వారే కాకుండా మరికొంతమందికి ఆర్థికంగా అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. బిజ్జల సాయిరాంను ఎమ్మెల్యే చింత ప్రభాకర్ అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింత సాయినాథ్, మాజీ కౌన్సిలర్ చింత గోపాల్, పిల్లిగుండ్ల వీరేశం, చిన్న పటేల్, కో ఆప్షన్ సభ్యులు కోడూరు అంజయ్య, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు చీల మల్లన్న, వైశ్య సోదరులు చంద్రిక రవీందర్, చంద్రిక ప్రశాంత్, మల్లికార్జున్ వంశీ, మొత్త కుంట రవి, దిడిగే నాగేష్, తంగడపల్లి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణాకు చర్యలు తప్పవు



**సంగారెడ్డి ప్రతినిధి, జూన్ 6 (సిరి న్యూస్)** :కలెక్టరేట్ మిని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ప్రభుత్వ పనులకు ఇసుక వినియోగంపై వివిధ ఇంజనీరింగ్ శాఖలకు చెందిన అదికారులతో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ ముఖ్యమంత్రిగారి ఆదేశాల ప్రకారము అన్ని శాఖలకు చెందిన వివిధి ప్రభుత్వ నిర్మాణ పనులకు ఇసుకను తప్పనిసరిగా ఏం,ఎస్ టి జి ఎం డి సి.ఎల్.టి.డి ద్వార కొనుగోలు చేయవలసిందిగా ఆదేశించినారు. వివిధ శాఖలకు చెందిన నిర్మాణ పనులకు అవసరమైన ఇసుక పరిమాణం వెంటనే ఏం,ఎస్ టి జి ఎం డి సి.ఎల్.టి.డి వారికి అందజేయవలసిందిగ ఆదేశించినారు. అదే విదముగా అవసరమైన ఇసుకను ఆన్లైన్ ద్వారా బుల్క్ ఆర్డర్ బుకింగ్ చేసుకోవాల్సిందిగా ఆదేశించారు. సంగారెడ్డి జిల్లా యందు అక్రమ ఇసుక రవాణ నియంత్రణకై కఠిన చర్యలు తీసుకోవలిసిందిగా రెవెన్యు, మైనింగ్, పోలీస్, రవాణ శాఖ అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా నక్కవాగు పరిసర ప్రాంతాలలో కృత్రిమ ఇసుక తయారీ రవాణాను నిరోధించుటకు కఠిన చర్యలు తీసుకోవలిసిందిగా సంబదిత శాఖల వారిని జిల్లా కలక్టరు ఆదేశించారు. ప్రభుత్వ పనులకు సంబంధించి మైన్స్ శాఖ వారు రూపొందించిన జరో పర్మిట్ విదానాన్ని వినియోగిన్చుకోవల్సిందిగా సంబంధత ఇంజనీరింగ్ శాఖల అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా ఇందిరమ్మ ఇండ్లకు అవసరమైన ఇసుక కొరత లేకుండా చూడాలని సంబంధిత ఆర్ డి ఓ లను జిల్లా కలక్టర్ ఆదేశించినారు. జిల్లా యందు ఇసుక రీచులు లేనందున టి జి ఎం డి సి ద్వారా అవసరమైన చోట్ల స్యాండ్ బజార్ లను ఏర్పాటు చేయుటకు తగు చర్యలు తీసుకోవలిసిందిగా టి జి ఎం డి సి అధికారులను సూచించారు. ఈ కార్యక్రమం లో మాదురి, అదనపు కలక్టర్ రెవన్యూ, ఆర్ డి ఓ జహిరాబాద్, సంగారెడ్డి నారాయణఖేడ్ డి ఎస్ప పిటంచెరు, సంగారెడ్డి, నారాయణకేడ్ అరుణ ఆర్ టి ఓ కంది, డీ డి గ్రౌండ్ వాటర్, ఏ డి మైన్స్ వివిధ శాఖలకు చెందిన ఈ ఈ లు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనకు కంకణబద్దులు కావాలి

- యువత అంబేద్కర్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలి
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరువు, జూన్ 6, (సిరి న్యూస్)** : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచనలు, ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కంకణబద్దులు కావాలని పటాన్ చెరువు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్ చెరువు మండలం రామేశ్వరంబండ గ్రామ పరిధిలోని వీకర్ సెక్షన్ కాలనీలో గ్రామ మాజీ సర్పంచ్ అంతిరెడ్డి సొంత నిధులతో ఏర్పాటు చేసిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని శుక్రవారం సాయంత్రం ఎమ్మెల్యే జిఎంఆర్ ఆవిష్కరించారు.. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తన జీవితాన్ని బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి గొప్ప నాయకుడు డాక్టర్ అంబేద్కర్ అని తెలిపారు. కార్మికులకు కనీస వేతనాలు, సమాన హక్కులు, పరిపాలన వికేంద్రీకరణ, చిన్న రాష్ట్రాలు, పరిపాలనలో మహిళలకు 50% రిజర్వేషన్లు, తదితర మహోన్నత నిర్ణయాలు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారానే తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఆయన స్ఫూర్తిని భవిష్యత్తు తరాలకు అందించాలన్న లక్ష్యంతో.. నియోజకవర్గ వ్యాప్తంగా ఆయన విగ్రహాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. యువత అంబేద్కర్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరువు కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్, గ్రామ మాజీ సర్పంచ్ ధరణి అంతి రెడ్డి, సీనియర్ నాయకులు బండి శంకర్, వెంకట్ రెడ్డి, ఆంజనేయులు, నగేష్, శంకర్, సురేష్, ఇబ్రహీం, అర్జున్, కిరణ్, రమేష్, దానయ్య, నవీన్, సర్దార్, సాయిలు, రాములు, లోకేష్, దశరథ్, యాదమ్మ, నగేష్, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారమే ధ్యేయం

- భారతి నగర్ డివిజన్ ను అభివృద్ధి చేస్తాం
- కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి
- సమస్యలు పరిష్కరించి
- నిధులు కేటాయించాలని కమిషనర్ కోరిన కార్పొరేటర్



**గుమ్మడిదల మే 6 (సిరి న్యూస్) :** భారతి నగర్ డివిజన్ లోని సమస్యల పరిష్కారమే తమ ధ్యేయంగా ముందుకు పోతామని కార్పొరేటర్ సింధు ఆదర్శ రెడ్డి తెలిపారు. శుక్రవారం కార్పొరేటర్ సింధు ఆదర్శ రెడ్డి తో పాటు జోనల్ కమిషనర్ హేమంత్ , డిప్యూటీ కమిషనర్ సురేష్, ఇంజనీరింగ్ ఎస్.ఈ శంకర్ , పారిశుద్ధ్యం విభాగం అధికారులతో కలిసి కాలనీలలో విస్తృతంగా పర్యటించి డివిజన్ లో పలు సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎల్.ఐ.జీ మెయిన్ రోడ్ నుండి మ్యాక్ సొసైటీ కాలనీలోని అంబేద్కర్ విగ్రహం వరకు నల్ల కనెక్షన్ మరియు ఇతర పనుల వలన గుంతలు ఏర్పడడంతో నూతన సి సి రోడ్ ను మంజూరు చేయాలని కోరారు. మ్యాక్ సొసైటీ కాలనీ కమ్యూనిటీ హాల్ మిగిత పనులకు అధిక నిధులు మంజూరు చేయాలని కార్పొరేటర్ కోరడం జరిగింది. అలాగే మాక్స్ సోసైటీ కాలనీకి వెళ్లే దారిలో భేల్ స్థలం లో రోడ్డుకిరువైపులా చెత్తచెదారం పేరుకుపోయి, దుర్గంధభరితమైన వాసన వెద జల్లుతుండటంతో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ ద్వారా గతం లో శుభ్రం చేసిన పలితం లేకుండా పోయిందని తెలిపారు. బెల్ యాజమాన్యం తో మాట్లాడి తగు చర్యలు తీసు కోవాలని చైన్ లింక్ మెష్ ఏర్పాటుకు నిధులు మంజూరు చేసి శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. ఇక్రిశాట్ ఫెన్సింగ్ ఏరియా రోడ్ లోని ఇళ్ల పైన వ్రేలాడుతున్న ఎల క్ట్రికల్ వైర్లు ఉన్న స్తంభాలను తొలిగించి నూతన స్తంభాలను ఏర్పాటు వేయాలని కోరగా వారు సానుకూలంగా స్పందిస్తూ త్వరలో సమస్య పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. బి.డి.ఎల్ మరియు ఏం.ఐ.జీ కాలనీ లో ఓపెన్ జిమ్ పరికరాలు పలుమార్లు విజ్ఞప్తి చేసిన రిపేర్ చేయడం లేదని పటాన్ చెరు సర్కిల్ కు బ్రాంచ్ ప్రూనింగ్ వెహికల్ ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది. స్పందిస్తూ పైన తెలిపిన సమస్యల పరిష్కారానికి అవసరమైన నిధులను మంజూరు చేయడానికి కృషి చేస్తానని జోనల్ కమిషనర్ హేమంత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.ఈ దేవేందర్, ఏ.ఈ ఫైజల్, మెడికల్ ఆఫీసర్ విజయ రామ్ రావు, కాలనీ అధ్యక్షులు, సర్కిల్ డివిజన్ బి.అర్.ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అభయ ఆంజనేయస్వామి విగ్రహ ఏర్పాటుకు ఆర్థిక సహాయం

- బీఆర్ఎస్ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి



**గుమ్మడిదల జూన్ 6 (సిరి న్యూస్) :** శేరి లింగంపల్లి నియోజకవర్గం లోని ఎంఐజీ కాలనీ లో గల శ్రీ రామాలయం ప్రాంగణం లో శ్రీ అభయా ఆంజనేయ స్వామి 27 అడుగుల విగ్రహ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. పఠాన్ చెరు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం శ్రీ శివ మరియు నాగదేవత విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. తన వంతు సహాయం ఒక లక్ష పదకొండు రూపాయలు విగ్రహ నిర్మాణానికి ఆలయ కమిటీ సభ్యులకు అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు వెంకట్ రావు, భాస్కర్ ముదిరాజ్, కుమార్, కమిటీ సభ్యులు భీమ్ రెడ్డి, సత్య నారాయణ, యు. శ్రీనివాస్, ఎస్ శ్రీనివాస్, ధనుంజయ బాబు, రామ ప్రసాద్, నారాయణ, జనార్ధన్, దాసరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గందరగోళానికి తెర !

- గుమ్మడిదల మున్సిపల్
- వార్డుల ఏర్పాటుపై సందిగ్ధం
- అఖిలపక్షం నాయకులతో చర్చ
- నేతల్లో కదలిక తెచ్చిన సిరి కథనాలు

**గుమ్మడిదల జూన్ 6 (సిరి న్యూస్) :** గుమ్మడిదల నూతన మున్సిపాలిటీ గా ఏర్పాటు కావడంతో వార్డుల విభజన ప్రక్రియ వేగవంతం అయింది. మున్సిపల్ ఎన్నికల ఏర్పాటు ప్రక్రియలో భాగంగా వార్డుల విభజన ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఈ విషయమై గుమ్మడిదల మున్సిపల్ శాఖ అధికారులు వార్డుల విభజన ఏర్పాటు విషయమై ప్రకటన వెలవడం జరిగింది. దీనితో వివిధ పార్టీల నాయకులు విభజనలో కొన్ని మార్పులు, చేర్పులు చేయాలని వినతి పత్రాల రూపంలో కోరడం జరిగింది. వార్డుల విభజనలో ఉన్న సందేహాలను నివృత్తం చేయాలని వివిధ పార్టీల నాయకులు మున్సిపల్ కమిషనర్ ను కోరడం జరిగింది. ఈ విషయమై శుక్రవారం అన్ని పార్టీల నాయకులు మున్సిపల్ శాఖ అధికారులతో చర్చించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉన్న గైడ్ లైన్స్ ప్రకారం వార్డుల విభజన తీరును వారికి వివరించారు. మున్సిపల్ చట్టం ప్రకారం నేషనల్ హైవే రోడ్డుకు ఎడమ వైపు నుండి ఉన్న గ్రామ ప్రజల ఇంటి నెంబర్ తో ఓటర్లను గుర్తించడంతో పాటు గుమ్మడిదల, దోమడుగు, అన్నారం గ్రామాలు నేషనల్ హైవేకు కుడి వైపు ఉన్న అన్నారం, దోమడుగు, గుమ్మడిదల వీరన్న గూడెం బొంతపల్లి గ్రామాలను వార్డుల విభజన ఏర్పాటు చేయడం జరిగిందని వారికి వివరించారు. అన్నారం గ్రామానికి దోమడుగు ఓటర్లు కొందరు రావడం అదేవిధంగా గుమ్మడిదలకు బొంతపల్లి ఓటర్లు వార్డుల్లోకి రావడం జరిగింది. ఏ గ్రామానికి చెందిన ఓటర్లు అదే గ్రామంలో వచ్చే విధంగా చూడాలని వివిధ పార్టీల నాయకులు కమిషనర్ కోరడం జరిగింది. గుమ్మడిదలలో కొంతమంది ఓటర్లు నేషనల్ హైవేకు ఎడమవైపు ఉన్న ఓటర్లు కుడివైపు ఉన్న వార్డులోకి రావడం జరిగింది అయితే ప్రజల ద్వారా వినతి పత్రాల రూపంలో తీసుకొని ఉన్నతాధికారుల అనుమతితో ఆ వార్డును ఏర్పాటు చేయడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రఘు, జెడ్పిటిసి కుమార్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుట్ట నర్సింగరావు, బాలకృష్ణారెడ్డి, వీరభద్ర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ మద్ది ప్రతాప్ రెడ్డి, పోచు గారి రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### కదిలించ్చిన సిరి దినపత్రిక కథనం

వార్డుల విభజన ఏర్పాటుపై సిరి దినపత్రికలో వచ్చిన కథనానికి వివిధ పార్టీల నాయకులు ఉన్న సందేహాలు , కళ్లకు కట్టినట్టుగా వివరించడం జరిగింది. వార్డుల విభజన విషయమై మున్సిపల్ శాఖ అధికారులకు వినతి పత్రాలు ఇవ్వడంతో పాటు శుక్రవారం నాడు మున్సిపల్ కమిషనర్ తో చర్చించి వారి సందేహాలను నివృతం చేసుకున్నారు. సిరి దినపత్రికలో వచ్చిన కథనానికి పలువురు నాయకులు అభినందించారు..







# భూ సమస్యల పరిష్కారమే లక్ష్యం




- భూ భారతిని సద్వినియోగం చేసుకోండి
- భూ సమస్యలుంటే దరఖాస్తు చేసుకోండి
- ఎంక్వయిరీ కి వచ్చే అధికారులకు సహకరించాలి
- పకడ్బందీగా బడిబాట కార్యక్రమం
- ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలి
- పేదలకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యం
- సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

**సంగారెడ్డి ప్రతినిధి, జూన్ 6 (సిరి న్యూస్):** చౌటకూర్ మండలం, పోసానిపల్లి గ్రామం భూభారతి రెవెన్యూ సదస్సు ను జిల్లా కలెక్టర్ సందర్శించి నిర్వహణ తీరును శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు రైతులతో మాట్లాడారు. భూభారతి విశిష్టతను తెలియజేశారు. రైతులతో ముఖాముఖీ మాట్లాడి,వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. భూ భారతి చట్టంలోని అంశాలను వివరిస్తూ,రైతుల సందేహాలను నివృత్తి చేశారు. భూభారతి రెవెన్యూ సదస్సు దరఖాస్తుల స్వీకరణ పూర్తయిన అనంతరం క్షేత్రస్థాయి పరిశీలన,విచారణ కోసం వచ్చే రెవెన్యూ బృందాలకు సహకరించాలని కలెక్టర్ సూచించారు.భూభారతి చట్టంలో ప్రతి సమస్యకు పరిష్కారం లభిస్తుందని, అందుకు రెవిన్యూ అధికారులు రైతులకు పూర్తిగా సేవలను అందిస్తారని అన్నారు. అర్జీలు సమర్పించేందుకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. విద్యార్థులను ప్రభుత్వ విద్యాసంస్థల్లో చేర్పించాలి.జిల్లాలో బడిబాట కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా చౌటకూర్ మండలం, పోసానిపల్లి గ్రామం నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, అదనపు కలెక్టర్ రెవెన్యూ మాధురి, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్ల తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాలల ద్వారా మాత్రమే సాధ్యమని విద్యార్థుల సంఖ్య పెంపే లక్ష్యంగా సర్కారు బడుల్లో సౌకర్యాలను మెరుగుపరిచి ఊరు వాడ తిరిగి బడి ఈడు పిల్లలందరినీ పాఠశాలల్లో చేర్పించే విధంగా కృషి చేస్తున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాల ప్రాముఖ్యత ,ప్రభుత్వ పాఠశాలల ప్రయోజనాలు గురించి, పాఠశాలల్లో కల్పించే మౌలిక వసతులు, విద్యార్థినీ విద్యార్థులకు యూనిఫార్మ్స్, టెక్స్ట్ అండ్ నోట్ బుక్స్, అందించుట కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు రూపుదిద్దుకుంటూ సదుపాయాలు మెరుగుపరుస్తూ విద్యార్థులకు నాణ్యమైన గుణాత్మక విద్య అందిస్తున్నామని బడి ఈడు పిల్లలందరూ బడిలో చేరాలని,బడిబాట కార్యక్రమంలో తల్లిదండ్రులు భాగస్వామ్యం కావాలని సూచించారు. గ్రామ ప్రజలకు విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం కల్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించడానికి ముందుకు రావాలని దీని ద్వారా విద్య యొక్క ప్రాముఖ్యతను పెంచడం లక్ష్యంగా ముందుకు పోతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, రెవెన్యూ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులకు అందని రైతు భరోసా

- గుమ్మడిదల మండలం మినహా
- మిగిలిన నాలుగు మండలాలకు మంజూరు కాని వైనం
- సమస్యను మంత్రి తుమ్మల దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్సీ అంజిరెడ్డి
- త్వరలోనే నిధుల విడుదలకు హామీ ఇచ్చిన మంత్రి
- 22 వేల మంది అన్నదాతల ఖాతాల్లో
- జమ కానున్న రూ. 15.11 కోట్ల

**గుమ్మడిదల రూరల్, జూన్ 6 (సిరి న్యూస్) :** పటాన్చెరు నియోజకవర్గంలోని గుమ్మడిదల మండలంలోని గ్రామాలకు మినహా మిగిలిన పటాన్చెరు రామచంద్రాపురం అమీన్ పూర్ జిన్నారం మండలాల్లోని 48 గ్రామాలకు 2024-2025 సంవత్సరానికి సంబంధించిన రైతు భరోసా విడుదల కాలేదు గుమ్మడిదల మండలంలోని 6.432 మంది అన్నదాతలకు యాసంగి సీజన్‌కు సంబంధించి ఎకరానికి ఆరు వేల చొప్పున రూ.3.78 కోట్ల రైతు భరోసా మొత్తం వారి బ్యాంకు ఖాతాల్లో జమ అయింది మిగిలిన నాలుగు మండలాల్లోని 22,103 మంది రైతులకు 15.11 కోట్ల రూపాయలు మేర రైతు భరోసా నిధులు రావాల్సి ఉంది యాసంగి సీజన్ ముగిసి వానాకాలం సీజన్ ప్రారంభం అవుతున్నా ఆ రైతులకు ఇప్పటివరకు రైతు భరోసా నిధులు విడుదల కాలేదు దాంతో రైతులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని శుక్రవారం పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు కి వినతి పత్రం అందజేయడం జరిగింది దాంతో మంత్రి తుమ్మల స్పందిస్తూ రైతులకు రావాల్సిన రైతు భరోసా మొత్తాన్ని త్వరలోనే విడుదల చేసి సంబంధిత రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయనున్నట్లు ఎమ్మెల్సీ అంజిరెడ్డికి హామీ ఇచ్చారు నిధుల విడుదలకు హామీ ఇచ్చిన మంత్రికి రైతుల తరపున ఎమ్మెల్సీ



అంజిరెడ్డి ధన్యవాదాలు తెలిపారు

# కార్పొరేట్ బడులను ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం

- అధిక ఫీజులను వసూలు చేస్తున్న ప్రయివేటు యాజమాన్యాలు
- టిఎస్ఎస్ సిసిడిసి (ఎస్సీ కార్పొరేషన్) మాజీ చైర్మన్ వై.నరోత్తం



**జహీరాబాద్, జూన్ 6 (సిరి న్యూస్):** రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ బడులను బలోపేతం చేయకుండా ఈ నెల 12 నుండి బడి బాట కార్యక్రమం చేపట్టడంలో అర్థమేం ఉన్నది ప్రయివేటు పాఠశాలల్లో నర్సరీ,ఎల్.కే.జి, యూ.కె.జి,3 సంవత్సరాలు చదివిన పిల్లలు ప్రభుత్వ బడుల్లో ఎలా చేరతారు, గతంలో మన ఊరు మన బడి పేరుతో ప్రతి పాఠశాలలో సౌకర్యాలు పెంచాలని కార్యక్రమం చేపట్టడం జరిగింది కానీ అది పూర్తి కాకుండానే అసంపూర్తిగానే మిగిలింది,ఇప్పటికే ప్రభుత్వం విద్యను పేదలకు దూరం చేస్తు ప్రయివేటు పాఠశాలల అభివృద్ధికి పరోక్షంగా కృషి చేస్తున్నట్లు అందరికి కనబడుతున్నది,ప్రభుత్వ బడుల్లో నైపుణ్యం గల టీచర్లు ఉన్నారు,ప్రయివేటు బడుల్లో నైపుణ్యం లేని టీచర్లతో బోధన చేస్తున్న ప్రయివేటు బడులపై ఎందుకు మొగ్గు చూపుతున్నారు. ప్రయివేటు యాజమాన్యం టీచర్లకు తక్కువ జీతాలు చెల్లించి వారితో వెట్టి చేయిస్తారు వారికి విద్యార్థులను కొత్తగా చేర్పించాలని టార్గెట్ లు పెట్టి వేదిస్తారు లేనిచో విధుల నుండి తొలగిస్తామని బెదిరిస్తారు. విద్యార్థుల ఫీజులను కూడా ఒక్కో పాఠశాలలో ఒక్కోరకంగా వారి ఇష్టానుసారంగా వసూలు చేస్తున్నారు విద్యార్థుల దశల వారిగా చెల్లించాల్సిన ఫీజులు సమయానికి చెల్లించనిచో వారిని మానసికంగా వేధిస్తూ పై తరగతుల విద్యార్థులను నర్సరీ, ఎల్.కె.జి,యూ.కె.జి, తరగతులలో కూర్చోబెట్టి వారిని మానసిక క్షోభకు గురిచేస్తున్నారు. ఈ విదంగా ప్రయివేటు పాఠశాలల యాజమాన్యం బరితెగించి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను అధిక ఫీజులతో అవస్థలకు గురిచేస్తున్న దీనిపై ప్రభుత్వం కాని అధికారులు కాని ఎందుకు చర్యలు చేపట్టడం లేదు. ప్రభుత్వం ప్రయివేటు పాఠశాలలను నియంత్రిచి ప్రభుత్వ అజమాషీలో నడిచే విదంగా చర్యలు చేపట్టాలి ప్రతి తరగతికి ఒక నిర్ణిత ఫీజును ప్రభుత్వంమే నిర్ణయించాలి. అన్ని ఫీజులను ఒకే అకౌంట్లో జమ చేసే విదంగా అన్ని ఫిజులను ఒకే రశీదుపై ఇచ్చే విదంగా, టీచర్ల విద్యార్థతలు వారికి ఇచ్చే జీతాలను ప్రభుత్వం నమోదు చేసుకోవాలి. బహిరంగ పరిచి ప్రయివేటు పాఠశాలలను కట్టడి చేయాలని వారు డిమాండ్ చేశారు.

# మోడీ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి



**గుమ్మడిదల రూరల్, జూన్ 6 (సిరి న్యూస్) :** గుమ్మడిదల మండల్ మున్సిపల్ పరిధిలోని గుమ్మడిదల కేంద్రంలో శుక్రవారం రోజున శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతి ఉత్సవాలను ఈ నెల 23న నిర్వహిస్తున్న సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ 11 సంవత్సరాలలో ఏ యే సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారో ఆ పథకాలను ప్రజలకు వివరిస్తూ రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ పర్యావరణంలో భాగంగా నరేంద్ర మోడీ పేరున ఐదు మొక్కలను గుమ్మడిదల మండలం అధ్యక్షుడు కావలి ఐలేష్ ఆధ్వర్యంలో మొక్కలు నాటడం జరిగింది అనంతరం ఆయన మాట్లాడుతూ రానున్న స్థానిక మున్సిపల్ గ్రామస్థాయి ఎలక్షన్లలో ప్రతి ఒక్క నాయకుడు యొక్క కార్యక్రమాలు నిర్వహిస్తూ కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు తీసుకెళ్లే విధంగా దోహదపడాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గుమ్మడిదల మండల ప్రధాన కార్యదర్శి తుజల్పూర్ రాజు మాజీ ప్రధాన కార్యదర్శి మండల సీనియర్ నాయకులు బుచ్చగారి రామ్ రెడ్డి మండల సీనియర్ నాయకులు మండల ప్రధాన కార్యదర్శి కానుకుంట ముత్యాల గౌడ్ రామ్ రెడ్డి బాయ్ గ్రామ భూత్ అధ్యక్షులు జనార్దన్ రెడ్డి పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.